(తెలుగు అనువాదము)

**సూచనలు:** అభ్యర్థి మూడు వ్యాసములు వ్రాయవలయును, ప్రతి భాగమునుండి ఒక వ్యాసము వ్రాయవలయును.

ప్రతి భాగములో మూడు ప్రశ్నలుండును.

ప్రతి వ్యాసమునకు 50 మార్కులు.

---

## భాగము I

1. టెలివిజన్ కార్యక్రమాలలో ప్రత్యేకించి ప్రముఖ సమయంలో ప్రత్యక్ష ప్రదర్శనలు ప్రధాన స్థానాన్ని ఆక్రమిస్తున్నాయి. ఈ ప్రదర్శనలు అత్యధిక సంఖ్యలో గృహస్తులను ఆకర్షించి వారు ఒక ఊహాత్మక ప్రపంచంలో జీవించేలా చేస్తున్నాయి. సమాజం పై ఈ ప్రత్యక్ష ప్రదర్శనల ప్రభావాన్ని తెలపండి.

2. విశ్వ వాతావరణంలో ఉష్ణోగ్రతలు నిరంతరం పెరుగుతూ ఉండటం, గ్రీన్‌హౌస్ వాయువులు సముద్రాల మట్టం అధికమవడం, ఫలితంగా ఏర్పడే వాతావరణ మార్పులు మనమీద ప్రభావం చూపుతున్నప్పటికీ, కోపెన్‌హగన్ ఇటీవల ప్రధాన దేశాల మధ్య జరిగిన చర్చలు ఏకాభిప్రాయం సాధించలేక పోయాయి. వాతవరణ మార్పుల గురించి ఏకాభిప్రాయ సాధనలో మన నాయకులు వైఫల్యం చెందడానికి గల కారకాలు ఏమిటి?

3. ప్రతి సవంత్సరం మార్పు చెందుతున్న నూతన సాంకేతికతల వలన మానవ సంబంధాలు తగ్గు ముఖం పడుతున్నాయి. నూతన సాంకేతికతలు ఖచ్చితంగా జీవన విధనాన్ని సులభతరం చేసినప్పటికీ, ఇతర మానవులతో మనకు అవసరమయిన ప్రాథమిక అంశాలలో కూడిన వ్యక్తిగత భౌతిక సంబంధాలను దూరం చేస్తున్నాయి.

## భాగము II

4. పోర్చుగల్, ఐర్లండ్, గ్రీస్, ఇటలీ, స్పెయిన్ దేశాల విరాశాజనక భవిష్యత్తు వైపు చూస్తుండగా, ప్రపంచ ఆర్థిక పరిస్థితి భయానక స్థితిలో ఉందని చెప్పవచ్చు. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు తమ దేశాలలో పెట్టుబడులకు అభివృద్ధి చెందిన దేశాల వైపు చూస్తుండడం వలన, మారిన పరిస్థితులలో స్టాక్ మార్కెట్లు, ఉద్యోగిత, చెల్లింపులు సమతూకంపై ప్రభావం చూపుతుంది. అభివృద్ధి చెందుతున్న దేశాలు ఈ మార్పుల ప్రభావానికి లోనవుతామయా? లేదా అనే విషయంపై మీ అభిప్రాయాలు తెలపండి.

5. ''తూర్పు వైపు చూడమనే విధానం'' తో భారతదేశం ఏషియన్ దేశాలతో సంబంధాలు కొనసాగిస్తుంది అదే సమయంలో భారత్–యూరోపియన్ యూనియన్ సంబంధాలు ఏ విదంగా ఉంటాయి? ఉదాహరణకు ''పశ్చిమం వైపు చూడమనే విధానం'' వారు అనుసరిస్తే ఏ విధంగా ఉంటుంది? వివరింపుము

6. 'అభివృద్ధి' అనే భావనను బహుళ జాతి సంస్థలు జాతీయ రాజ్యాల అధికార పరిధులను దాటి క్రిందకు తీసుకు వెళుతున్నాయి. వివిధ ఆర్ధిక–సామాజిక–రాజకీయ కారణాల వలన అభివృద్ధి చెందుతున్న ప్రపంచం, రాజ్యాలు ఈ అర్ధం లేని అభివృద్ధి భావనను అంగీకరించలేకున్నాయి. స్వేచ్ఛా విపణి – స్వతంత్ర రాజ్యం అనే రెండు విరుద్ధ వ్యవస్థల మధ్య అభివృద్ధి అనే భావనను జతపరచడం లేదా కలపడం వీలు కలిగే అవకాశం ఉందా?

## భాగము III

7. నేటి ప్రభుత్వాలు వివిధ రకాల ప్రభుత్వ–ప్రైవేనటు భాగస్వామ్య నమూనాల పై ఆధారపడుతున్నాయి. వివిధ నమూనాలను ఉదాహరణలతో విశ్లేషించుము. హైదరాబాద్ లోని రాజీవ గాంధీ అంతర్జతీయ విమానాశ్రయ ప్రభుత్వ–ప్రైవేటు భాగస్వామ్యం పై మీ వ్యఖ్యానం తెలుపుము.

8. ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రభుత్వం అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత అక్షరాస్యతా పథకం రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ (RMSA) గురించి వివరిస్తూ, దాని లక్ష్యాలు, విధులు, ప్రభావం పరిశీలింపుము.

9. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ లేదా పంచాయితీ రాజ్ ప్రధాన లక్ష్యం వాస్తవ ప్రజాస్వామ్యాన్ని కోట్లాది ప్రజల ప్రాతినిధ్య ప్రభుత్వంలో క్రింది స్థాయిలో ఏర్పాటు చేయగలగడం. వివిధ స్థాయిలలో ఏర్పాటైన సమాంతర వ్యవస్థలు దాని లక్ష్యాలను విధులను హరించివేశాయి. ఆంధ్ర ప్రదేశ్ నుండి ఉదాహరణలతో వివరింపుము.